www.missionrk.com

# శ్రీగురు అష్టోత్తర శతనామావళి
# కుండలినీ యోగ సూత్రములు

## రచన - డాక్టర్ మారెళ్ళ శ్రీ రామ కృష్ణ

# ఈ జీవన యాత్ర యొక్క గంభీర పూర్వక అధ్యయనం అవసరం

మంచిలోగానీ, చెడులోగానీ ఒక వ్యక్తి గురించిన అవగాహన ఏర్పరుచుకునేటప్పుడు అతని జీవింతో జతపడి ఉన్న ఘటనా క్రమాన్ని గురించి తెలుసుకోవాలి. కుతూహలం మాత్రమేగాక, దాని తోడ్పాటు మనకు ప్రయోజనకరంగా కూడా ఉంటుంది. కథతో, మా సాహిత్యంతో, మా జీవన సరళికి ఘనిష్ఠ సంబధం ఉంటుంది. అవి ఆహ్లాదకరంగానూ, అనుభవ ప్రదానం చేసేవిగానూ కూడా ఉంటాయి

మా విషయంలో బహుశా లోకుల ప్రస్తావనలో అసత్యాలు గూడా కలసి ఉండవచ్చు. ప్రత్యక్షంగా జరిగే కార్యకలాపాలన్నీ అందరికీ సామాన్యంగా అందుబాటులో ఉండేవే. కాని లోకులకు చమత్కారాలు కావాలి. మేము సిద్ధపురుషులం కావటం వల్ల అనేకులకు సహజంగానే మా దగ్గరచేరి, మా అనుదానాలతో (వరాలతో) లాభాన్వితులై ఆ రహస్య విషయాలను తెలుసుకోవాలనే ఉత్సుకత ఉన్నది. నేను జీవించి ఉండటం వల్ల అవి కింవదంతులుగానే మిగులుతాయి. దానికి కారణం, నేను రహస్య విషయాలను ఎవరికీ తెలియనీయ గూడదని ఆంక్ష విధించాను. మా జీవన క్రమాన్ని తెలుసుకోదలుచుకునేవారు, ముందుగా మా జీవన చర్య యొక్క తత్త్వదర్శనాన్ని అవగాహన చేసుకోవాలి. కొంత అలౌకిక విలక్షణతను అన్వేషించేవారికి కూడా మా జీవిత చరిత్రను చదివితే బహుశా నూతన దిశాధార లభించవచ్చు.

ఈ జీవిత చరిత్రలో కుతూహలం రేకెత్తించే విషయాలు గానీ, అతిశయోక్తులుగానీ లేకపోయినప్పటికీ, ఆధ్యాత్మిక విజ్ఞానం యొక్క వాస్తవ స్వరూపాన్ని, దాని ప్రతిఫలాన్ని అర్థం చేసుకునేందుకు తోడ్పాటు కలుగుతుంది. వాస్తవ స్వరూపం తెలియకపోతే లోకులు భ్రాంతిలోపడి, భ్రమతో కూడిన నిరాశతో, శ్రద్ధను కోల్పోయి, ఇదంతా మోసంగా భావించవచ్చు. ఈ రోజుల్లో అటువంటి ప్రచ్ఛన్న నాస్తికుల సంఖ్య చాలా ఎక్కువ.

చాలా మంది పూజావ్రతాల చిహ్న పూజతో సరిపెట్టుకుంటారు. అది క్రమంగా అలవాటుగా మారిపోతుంది. ఆనందోత్సాహాలన్నీ సమసిపోతాయి. దానితో శుష్క ప్రియత, శూన్య హస్తాలు మిగులుతాయి. ఉపాసన వలన కలిగే శుభ పరిణామాలనూ, సత్ఫలితాలనూ అందరూ వింటూంటారు. ఫలశ్రుతి రూపంలో, అవి తమ గీటురాయికి అందని సందర్భంలో నిరాశ నిస్పృహ కలుగుతున్నాయి.

మా జీవిత కథ జిజ్ఞాసువులందరికీ దీపస్థంభంగా పనిచేస్తుంది. అది ఒక మేథావియైన యదార్థవాది చేపట్టిన కార్యపద్ధతి. మోసం అనేది, దాచిపెట్టినదీ ఏమీ ఉండదు. అసఫలత లాంఛనంగా కూడా కనిపించదు. ఈ దిశలో లోతుగా అర్థం చేసుకునే ప్రయత్నం చేసేటట్లయితే, లక్ష్యం వైపు పయనించేటందుకు సరైన మార్గం దొరుకుతుంది. దగ్గర దారి వెతుక్కునేవారికి నిరాశ మాత్రమే మిగులుతుంది. విసుగు నిరాశ ఫలితాలనీయవు. అమ్మో ఇంత ప్రయాస మా వల్ల గాదనే వారికి, బద్ధకస్తులకు, ఉపయోగం లేదు. దేనినైనా పొందాలంటే మూల్యం చెల్లించే తీరాలనేది ముందుగా అర్థం చేసుకోవాలి. ( అది గుర్తించలేకపోవడమనేది దౌర్భాగ్యమే అనుకోవాలి.) దానితో పాటు మొదటి నుండి చివరి వరకూ గుది గ్రుచ్చబడి ఉన్న ఆధ్యాత్మ తత్త్వ దర్శనములను, కార్యపద్ధతినీ అర్థం చేసుకునేటట్లయితే, ఖచ్చితంగా, ఈ ప్రచ్ఛన్న భయగ్రస్తుల సంఖ్య ఇంత పెరిగి ఉండేది కాదు.

మరో వర్గం వారు కూడా ఉన్నారు. వారు వివేక దృష్టి కలిగిన యథార్థవాదులు. వారు ఋషి పరంపరలో విశ్వాసం కలవారు, ఆత్మబల సంపన్నులై తద్విభూతులతో వారితో పాటు సమస్త విశ్వసంతతినీ కూడా చక్కద్దిగలవారు. భౌతిక విజ్ఞానంతో పోలిస్తే, వారి దృష్టిలో ఆధ్యాత్మిక విజ్ఞానం శ్రేష్ఠమైనది . వారికి వాస్తవిక స్వరూపము, విధానము, ఏమిటనే జిజ్ఞాస ఎక్కువ. ప్రతి పండ్లమ్మే వాడికీ, తమ రేగుపండ్లు తీపిగానే అగుపిస్తాయి. కాని కట్టు కబుర్లు, కాకమ్మ కబుర్లు నమ్మనివారికి ఎవరు ఎంత పొందగలిగారు అనే అంచనా వేయడం సులభం.

సరియైన రీతిలో, సరియైన వ్యక్తులు,సరియైన ప్రయోజనం కోసం కృషి చేస్తే దాని పరిణామం కూడా సహజంగా సరిగానే ఉంటుంది. ఈ ఆధారంతో, ఋషి పరంపర యొక్క ఆధ్యాత్మికతను అర్ధం చేసుకుంటే, ఆ విధంగా ఆచరించేవారు వెనుదిరిగి తాము వేరుగా అనుసంధానం చేయవలసినదేమీ లేదు. వారు మీ జీవన చరిత్రను ఆద్యంతం పరిస్తే గ్రహించగలుగుతారు. గత 60 సంవత్సరాలలో ప్రతి ఒక్క సంవత్సరం ఈ ప్రయోజనం కొరకే వెచ్చించబడింది. గంభీరంగా ఆలోచిస్తే సత్పరిణామం కోరేవారు. సన్మార్గాన్ని గూడా స్వంతం చేసుకోవాలని గ్రహిస్తారు. అట్టి అద్భుత మార్గము ఇతరులు కూడా అనుసరింపదగినదే అయి ఉంటుంది. ఆత్మ విద్య, ఆధ్యాత్మిక విజ్ఞానముల గరిమతో ప్రభావితులైనవారు దాని పునర్జీవనాన్ని చూడగోరుతారు. ప్రతిపాదనల పరిణితిని గీటురాయిపై పరీక్షింప గోరుతారు. అట్టి వారికి నా జీవిత చరిత్ర సంతోషప్రదంగానూ, సమాధానకారకంగానూ కూడా ఉ ంటుంది.

ప్రత్యక్ష సంఘటనలు కొన్ని తప్ప ఇతర విషయాలలో మా జీవన క్రమంలో విచిత్రత, విలక్షణత పెద్దగా కనిపించవు. కుతూహలాన్నీ, కౌతుకాన్నీ రేకెత్తించే చమత్కారాల ప్రసక్తి ఉండదు. ఒక సువ్యస్థిత, సునియోజిత రీతిలో, నిష్ఠాపూర్వకంగా సమయం గడిచిపోతుంది. అందువల్ల చమత్కారాలను చూడగోరేవారు నిరాశను పొందకతప్పదు. కాని జరిగిన సంఘటనల వెనుక పని చేసే తథ్యములపైన, రహస్యములపైన ఆసక్తి కలుగుతుంది. ఆధ్యాత్మిక సనాతన పరంపరాగత ప్రవాహం యొక్క పరిచయం కలుగుతుంది. సాఫల్య, వైఫల్యముల యొక్క కారణమేమిటి? అని ఆలోచిస్తారు. క్రియాకాండయే సర్వస్వం అని బిగుసుకు కూర్చునేవారు వ్యక్తిత్వ పరిష్కారంపైనా, పాత్రత పొందటం పైనా ధ్యానం ఉంచకపోవడానికి ఒక కారణం, ఉపాసన చేసినా ఫలితం కనిపించక నిరాశ చెందటం, ఆధ్యాత్మికత ఉపహాస్యాస్పదం కావటం. మా క్రియాకృత్యములన్నీ అతి సామాన్యంగానే ఉన్నప్పటికీ, దాని వెనుక గట్టి ప్రాతిపదిక ఉన్నది. అది బ్రహ్మ తేజస్సును ఉద్భవింపజేస్తుంది. దానిని మహత్వపూర్ణం చేసుకునే సమర్థత వరకూ తీసుకుపోతుంది.

జీవినచర్యలోని పొరలను విస్తారంగా వొలవడం కుతూహలం పెంచుతుందేగాని లాభం లేదు.

ఈ క్రియా కలాపాలతో జోడింపబడి యున్న అంతర్దృష్టి, ఆంతరిక తత్పరతల కలయిక, నాటిన విత్తనానికి నీరుపోసి, ఎరువు వేసే ఆవశ్యకతను పూర్తి చేస్తుంది. ఆ బీజం విశాల వృక్షంగా ఎదుగుతుంది. వస్తుత: సాధకుని వ్యక్తిత్వం సాధనాక్రమంలో ప్రాణం పోసుకుంటుంది. అది లేని క్రియాకృత్యాలు క్రీడా మాత్రములుగా తయారవుతాయి.

తులసీదాసుని రాముడు, సూరదాసుని కృష్ణగోపాలుడు, చైతన్యుని సంకీర్తన, మీరా గానము, రామకృష్ణుని పూజ, ఉత్తి క్రియాకృత్యాలతో సఫలం కాలేదు. అటువంటి పూజార్చనలను, సంకీర్తనలను అనేకమంది చేస్తూంటారు. కాని ప్రయోజనం ఉండదు. రామనామం తిరగవేసి జపిస్తేనే వాల్మీకి మహర్షి కాగలిగాడు. అమీజాళుడు,

అంగులీమాలుడు, ఆమ్రపాలి ఏవో మంత్రాలను మాత్రమే ఉపదేశం పొందలేదు. వారి జీవన సరళిని ఆధ్యాత్మిక సరళిలోనికి సరిదిద్దుకున్నారు.

చాలా మంది ఏదో మంత్రోపదేశం పొంది, ఏవో కొంత పూజార్చనములు చేసి, స్తవనాలను చదివి కర్తవ్యం పూర్తయినట్లు భావిస్తున్నారు. శీలము, చింతన, ప్రవర్తన, ఆ ఆదర్శవాదము యొక్క అచ్చులో మూస పొందే ప్రయత్నం కనిపించటం లేదు. కాని ఆత్మిక ప్రగతికి అనివార్యమని తెలుసుకోవాలి. మా సాధనా పద్ధతిలో ఇటువంటి పొరపాటు జరగకుండా, జాగ్రత్త తీసుకోవటం జరిగింది. అది యదార్థ వాదమూ, సర్వులకూ ఉపయోగకరము కూడా. ఈ దృష్టికోణాన్ని ధ్యాసలో ఉంచుకుని జీవిత చరిత్రను చదవండి.

# శ్రీగురు అష్టోత్తర శతనామావళి

# కుండలినీ జాగరణ : ఆరోహణ క్రమము

**మూలాధార చక్రము :**

మొదటి అధ్యాయము - సౌభాగ్య సూర్యోదయము

1. వం - మదనమోహన మాలవ్య గారి ద్వారా గాయత్రీ దీక్షపొందిన మహాత్మునికి నమస్కారము.
2. శం - గురు అనుగ్రహము వలన జన్మజన్మల సంభంధం తెలుసుకొన్న సర్వజ్ఞునకు నమస్కారము.
3. షం - స్వాదేంద్రియము, జననేంద్రియములను పూర్తిగా అదుపులో ఉంచుకున్న జితేంద్రియునకు నమస్కారము.
4. సం - స్వాధ్యాయమే వ్యసనముగా కల సాధనారతునకు నమస్కారము.

**స్వాధిష్ఠాన చక్రము :**

2వ అధ్యాయము - మూడు జన్మల బంధము ఈ జన్మలో సమర్పణ

5. బం - కాలజితాయ నమః - కాలాన్ని గెలిచిన మహాకాలునికి నమస్కారము.

3వ అధ్యాయము - మార్గదర్శకుని ఆదేశము నాలుగు సార్లు హిమాలయ యాత్రలు

6. భం - గురుసత్తాకు సంపూర సమర్పణ చేసుకున్న శ్రద్ధాపూరితునకు నమస్కారము.
7. మం - గురువులను వెతకకండి, గురువే పరుగు పరుగున వచ్చి మార్గము చూపిస్తారు అన్న రహస్యాన్ని తెలిపిన శిష్యసులభునికి నమస్కారము.
8. యం - గురువు యొక్క ప్రథమ దర్శనములోనే అతి తీవ్ర సాధనలు ఇవ్వబడ్డ తితీక్ష కలవానికి నమస్కారము.
9. రం - ప్రథమ హిమాలయ యాత్రలో స్థూల జగత్తును వశము చేసుకున్న భూపతికి నమస్కారము.
10. లం - పూజ్య గురుదేవుల పిలుపు కొరకు నిరీక్షిస్తూ బాధ్యతలను నిరంతరము నెరవేరుస్తున్నటువంటి విఖ్యాతునకి

నమస్కారము.

**మణిపూరక చక్రము :**

11. డం – స్థూల శరీరములో ఉంటూనే సూక్ష్మజగత్తులోని క్రియాకలాపాలు అవలీలగా చేయగల్గే త్రిలోకాత్మునకు నమస్కారము.

4వ అధ్యాయము – మూడు కార్యక్రమముల నిర్వహణ

12. ఢం – ఇరవై నాలుగు గాయత్రీ మహామంత్ర పురశ్చరణలు అఖండ దీపసమ్ముఖములో చేసిన విశ్వామిత్రపరాయణునకు నమస్కారము.

13. ణం – అఖండదీప స్థాపకునకు అఖండ నమస్కారము.

14. తం – స్వాతంత్ర్యము వచ్చే వరకు కాంగ్రెస్ కార్యకర్తగా స్వయం సేవకుడిగా సంపూర్ణ సమర్పణతో పని చేసిన సంగ్రామ సేవకునకు నమస్కారము.

5వ అధ్యాయము – సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు

15. థం – యోగాభ్యాసమనగా నిత్యమూ చేసే పనులను ఉదాత్త భావనతో చేయుట అని తెలిపిన ప్రేరణాప్రదునకు నమస్కారము

7వ అధ్యాయము – హిమాలయ గుహలలో ఋషుల సాక్షాత్కారము

16. దం – నందనవనములో హిమాలయాలలో పూర్ణిమ రోజురాత్రి గురుదేవుల సాక్షాత్కారము పొందిన అద్వితీయునకు నమస్కారము.

17. నం – గురుదేవులతో పాటు ఆకాశ గమనము చేసిన ఆకాశచరునకు నమస్కారము

18. ధం–హిమాలయ గుహలలో ఋషుల సాక్షాత్కారం పొందిన మహర్షికి నమస్కారం

8వ అధ్యాయము – నా భావి కార్యక్రమముల స్పష్టీకరణ

19. వం – నిరంతరం స్వాధ్యాయ కార్యక్రమముని కొనసాగిస్తున్న సచ్చిదానందునకు నమస్కారము.

20. ఫం – అన్ని అర్ష గ్రంధములను అనువదించిన వేదాత్మకునకు నమస్కారము.

**అనాహత చక్రము :**

21. కం – తద్వారా దేవ సంస్కృతి పటిష్టమై ముందు ముందు ఒకే విశ్వ సంస్కృతిని స్థాపించటానికి కృషి చేసిన యుగసంస్కర్తకు నమస్కారము.

22. ఖం – స్వాధ్యాయ, సత్సంగ, మనన నిధి ధ్యానము వలన పది ఇంద్రియములను పదకొండవది అయిన మనస్సును నిగ్రహించి ఆత్మ సంయమనము ద్వారా ద్వివ్య విభూతిని పొంది సత్యానుభూతిని పొందిన మహేంద్రునికి నమస్కారము.

23. గం – గంగోత్రి వద్ద గౌరికుండ భగీరథ శిల మీద కూర్చుని ఒక సంవత్సరము పాటు సాధన చేసిన తపోనిధికి నమస్కారము.

9వ అధ్యాయయము – రెండు మనసుల మల్లయుద్ధంలో ఉత్కృష్ట విజయం

24. ఘం – పాత్రతను పెంచుకొనక పోతే, సూక్ష్మశరీరధారులైన దివ్యాత్మల దర్శనము అసంభవము అని తెల్పిన జ్ఞానప్రదాతకు నమస్కారము.

10వ అధ్యాయము : దేవాత్మ హిమాలయాలు – ఆధ్యాత్మిక ధ్రువకేంద్రము

25. ఙం – దేవతలకు మానవులకు మధ్య వారిధిగా యున్న హిమాలయాలను ఉపాసన చేసిన హిమాలయోపాసకునకు నమస్కారము.

11వ అధ్యాయము : రెండవ హిమాలయ యాత్ర– మధురకు ప్రస్థానము

26. చం – నిరంతరం గురుసత్తా ఉనికి అనుభవించే గురుస్పర్శానుభవునకు నమస్కారము.

27. ఛం – గురుసత్తా వ్యక్తిగత సత్తా పూర్తిగా సమ్మిళితం చేసుకొనగల్గిన అఖండసత్తా గల్గిన వ్యక్తికి నమస్కారము.

28. జం–గురుసాత్తా సందేశ వాహకునితో కలిసి నడవగలిగే సుదర్శకునకు నమస్కారం.

29. ఝం – మౌనభాషతో గురు అనుగ్రహాన్ని పొందగల్గిన మహామునికి నమస్కారము.

30. ఞం – హిమాలయాలలో ఉన్న ఋషులు నివసించే సిద్ధక్షేత్రములు దర్శించిన సిద్ధపురుషునకు నమస్కారము.

31. టం – ఋషుల ఆవేదనను పంచుకున్న దయాసాగరునకు నమస్కారము.

32. ఠం – ఋషులను మీ కార్యక్రమాలను అన్నింటినీ కూడా బీజారోపణ చేస్తాను అని అడగమనే గురువుగల శిష్యోత్తముడైన మహావ్యక్తికి నమస్కారము.

**విశుద్ధి చక్రము :**

11వ అధ్యాయము : రెండవ హిమాలయ యాత్ర– మధురకు ప్రస్థానము

33. అం – మధురలో జరిగిన సహస్రకుండీ గాయత్రీ యజ్ఞానికి ఋషులందరిని సూక్ష్మ శరీరాలతో రమ్మనమని దాదా గురుదేవుల ద్వారా ఆహ్వానాన్ని అందించిన మహితాన్యునికి నమస్కారము.

34. ఆం – సంపూర్ణ భవిష్య కార్యక్రమాలను దర్శించగలిగిన యుగద్రష్టకు నమస్కారము.

35. ఇం – మధురలో గాయత్రీ సంస్థానమును స్థాపించిన వ్యవస్థాపకునకు నమస్కారం

36. ఈం – మూడు అంతస్థులు 16 గదులున్న దయ్యాల కొంపలో నూతన సంస్థను
స్థాపించిన భూతేంద్రియాత్మకునకు నమస్కారము.

37. ఉం – దయ్యాలతో, పై ఏడు గదులలో మీరుండండీ, క్రింద 8 గదులలో మేముంటాము, మీకు కష్టము వద్దు మాకు బాధా వద్దు అని రాజీ కుదుర్చుకున్న అభయప్రదాతకు నమస్కారము.

38. ఊం –అఖండజ్యోతి మాసపత్రిక ప్రచురణ చేపట్టిన యుగారంభకునకు నమస్కారం.

12వ అధ్యాయము – మధురలో కొన్ని రహస్య మయ ప్రసంగాలు

39. ఋం – శరీరాన్ని తోలుబొమ్మవలే గురుసత్తాకి సమర్పించిన సూత్రాత్మకునకు నమస్కారం

40. ౠం – నాలుగు వేదములను అనువదించిన వేదాత్మకునకు నమస్కారము.

41. ఎం – 108 ఉపనిషత్తులను అనువదించిన ఓంకారేశ్వరునకు నమస్కారము

42. ఏం – 6 దర్శనాలను అనువదించిన సుదర్శకునకు నమస్కారము.

43. ఐం – సమస్త అర్షగ్రంధాలను అనువదించిన ప్రజ్ఞావతారుడైన మహా వ్యక్తికి నమస్కారము.

44. ఒం – ధర్మవేదికను అర్ష సాహిత్యాన్ని ఉపయోగించుకుని లోకశిక్షణకు ఉపయోగపడే వందలాది పుస్తకములు వ్రాసిన సరస్వతీపుత్రునకు నమస్కారము.

45. ఓం – ఒకే వ్యక్తి వ్యాసముల ద్వారా ప్రకటనలు లేకుండా నష్టము రాకుండా లక్షల సంఖ్యలో పాఠకులు గల

www.missionrk.com

పత్రికలను నడిపిన మహానిధునకు నమస్కారము. www.missionrk.com

46. ఔం – మధురలో జరిగిన అనేక రహస్యమయ ప్రసంగాలకు ప్రత్యక్ష సాక్షి అయిన మహావ్యక్తికి నమస్కారము.

13వ అధ్యాయము – విచార క్రాంతి అభియాన్

47. అం – విచార క్రాంతి అభియానమును మొదలు పెట్టిన విశ్వకర్మకు నమస్కారము.

48. అః – తద్వారా మానవునిలోకి దైవత్వ అవతరణ జరుగుతుంది అని తెలియచెప్పిన సత్యధర్మపరాయణునకు నమస్కారము.

**ఆజ్ఞా చక్రము**

49. హం – పృధ్విపై స్వర్గావతరణ తధ్యము అని తెలియ చెప్పిన స్వర్గాధిపతికి నమస్కారము.

50. క్షం – గాయత్రీ యజ్ఞవిధానాన్ని దుష్ప్రవృత్తుల ఉన్మూలన కొరకు శపధ వేదికగా ఉపయోగించిన శ్రీరామునకు నమస్కారము

**సహస్రార చక్రము :**

అంతః కరణములు – మనో బుద్ధి, చిత్త, అహంకారములు

51. శ్రీం – గాయత్రీ యజ్ఞమును సర్వులకు అందుబాటులోకి తెచ్చిన విశ్వామిత్రునకు నమస్కారము.

52. శ్రీం – యుగనిర్మాణ యోజన స్థాపించిన యుగాధిపతికి నమస్కారము.

53. శ్రీం – యుగ నిర్మాణ సమ్మేళనములను సర్వవ్యాపకము గావించిన సర్వవ్యాపనకునకు నమస్కారము.

54. శ్రీం – వ్యక్తిగత కుటుంబ సామాజిక జీవితంలో జన్మ జన్మల సంబంధములను గుర్తించిన సర్వవిదితునకు నమస్కారము.

## కుండలినీ జాగరణ – అవరోహణ క్రమము

**సహస్రార చక్రము :**

అంతఃకరణములు – మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు

55. శ్రీం – ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు పంచకోశ సాధనా శిబిరములు నిర్వర్తించిన పంచకోశాధికారునకు నమస్కారము.

56. శ్రీం – ఆరోగ్యము కొరకు కాయకల్ప శిబిరముల నిర్వర్తించిన భాస్కరునకు నమస్కారము.

57. శ్రీం – సంస్థ విస్తరణ కొరకు జీవిత సాధనా శిబిరములు నిర్వహించిన జగత్ప్రభునకు నమస్కారము.

58. శ్రీం – ఆధ్యాత్మికతను తర్కతధ్య ప్రతిపాదనలతో ఒక విజ్ఞానముగా రూపొందించిన వ్యక్తికి నమస్కారము.

**ఆజ్ఞా చక్రము :**

59. హం – మాతా భగవతీ దేవికి తన సంపూర్ణ కార్యక్రమములు నిర్వహించగలిగే శక్తినిచ్చి తీర్చిదిద్దిన విశ్వపరిపాలకునకు నమస్కారము.

14వ అధ్యాయము : మూడవ హిమాలయ యాత్ర – ఋషిపరంపర బీజారోపణము

60. క్షం – ఋషి పరంపరలన్నింటిని బీజారోపణము చేసిన బీజప్రదాయకునకు నమస్కారము.

**విశుద్ధి చక్రము :**

61. అం – సప్తసరోవరం వద్ద గాయత్రీ మంత్ర ద్రష్ట ఋషియైన విశ్వామిత్రుని తప:స్థలిలో శాంతికుంజ్ నిర్మించిన కల్పవృక్షస్థాపకునకు నమస్కారము.

15వ అధ్యాయము : శాంతికుంజ్ – గాయత్రీ తీర్థము

62. అం – శాంతికుంజ్‌భూమిలో నిద్రాణమై ఉన్న సంస్కారాలను జాగృతము చేయుటకు 24 లక్షల పురశ్చరణలు 24 జరిపించిన ఋషియుగ్మానికి నమస్కారము.

63. ఇం – ప్రాణ ప్రత్యావర్తన శిబిరములను నిర్వహించిన ప్రాణనాధునకు నమస్కారము.

64. ఈం – యుగశిల్పి సాధనా శిబిరాలు నిర్వహించిన విశ్వకర్మకు నమస్కారము.

65. ఉం – వానప్రస్థ శిబిరములను నిర్వహించిన ప్రాణనాధునకు నమస్కారము.

66. ఊం – నవకుండీ యజ్ఞశాలలో నిరంతరము 2 గంటలు పాటు యజ్ఞకార్యక్రమాలను జరిపించిన స్వాహాపతికి నమస్కారము.

67. ఋం – శాంతికుంజ్‌లో నిత్యము 24 లక్షల గాయత్రీ మంత్రజపము జరుగునట్లు చూసిన అఖండజపప్రియునకు నమస్కారము.

68. ౠం – జ్ఞాన రథ పథకాన్ని చల ప్రజ్ఞాపీఠ యోజనను అందించిన జ్ఞానాధీశునకు నమస్కారము.

16వ అధ్యాయము : ఋషుల పురాతన ప్రణాళికల శుభారంభం – క్రియాన్వయము

69. ఎం – గంగోత్రీ సాధనా స్థలిగా గలిగిన భగీరథుని యొక్క కార్యక్రమమున బీజారోపణము చేసిన జ్ఞానగంగవతారునకు నమస్కారము.

70. ఏం – యమునోత్రి వద్ద పరుశురాముడు చేసిన తపస్సుకు బీజారోపణము చేసిన సప్తమావతారునకు నమస్కారము.

71. ఐం – కేదారనాథ క్షేత్రములో చరక ఋషి స్థాపించిన మూలికా విజ్ఞానాన్ని అందచేసిన సంజీవవంతునకు నమస్కారము.

72. ఒం – బదరీనాథ్ క్షేత్రములో వ్యాసమహర్షి చేసిన అన్ని కార్యక్రమాలకు బీజారోపణ చేసిన కృష్ణద్వైపాయునకు నమస్కారము.

73. ఓం – అలకనంద, మందాకినీ సంగమస్థానములో రుద్రప్రయాగ వద్ద పతంజలి మహర్షి చేసిన యోగవిజ్ఞానాన్ని తిరిగి అందించిన యోగవిజ్ఞానమూర్తికి నమస్కారము.

74. ఔం – త్రియోగినారాయణ క్షేత్రములో యాజ్ఞవల్క్యుడు అభివృద్ధి పరచిన యజ్ఞవిద్యను తిరిగి పునరుద్ధరించిన స్వ–అగ్నిస్వరూపునకు నమస్కారము.

75. అం – ఉత్తర కాశీలోని జమదగ్ని గురుకుల కార్యక్రమాలకు ప్రాణప్రతిష్ఠ చేసిన వ్యక్తికి నమస్కారము.

76. అః – గుప్తకాశీలోని దేవర్షి నారదుని జ్ఞానాన్ని ఉపయోగించుకున్నటువంటి సంగీతజ్ఞునకు నమస్కారము

**అనాహత చక్రము :**

77. కం – దేవప్రయాగ క్షేత్రములో వసిష్ఠుని యొక్క ధర్మతంత్రాన్ని రాజతంత్రాన్ని సమన్వయ పరిచే కార్యక్రమాలు అందచేసిన బ్రహ్మమానసపుత్రునకు నమస్కారము.

78. ఖం – ఋషీకేశ క్షేత్ర సమీపములో పిప్పలాద ఋషి మనస్సు మీద ఆహారము మీద చేసిన ప్రయోగాలను బీజారూపములో అందచేసిన అథర్వవేద పరాయణునకు నమస్కారము.

79. గం – సూతశౌనకుల జ్ఞానయజ్ఞ పరంపరలో ప్రజ్ఞాపురాణ రచన సాగించిన అనంతజ్ఞానసాగరునకు నమస్కారము.
80. ఘం – అధర్వవేద శోధపరంపరలో కణాద ఋషి పరంపరగా అణువిజ్ఞానానికి ఆధ్యాత్మిక వాదానికి మధ్య సమన్వయము చేసిన సమన్వయకర్తకు నమస్కారము.
81. ఙం – బుద్ధుని పరివ్రాజకుల వలే, దివ్య సంస్కృతి సందేశవాహకులను తయారు చేసిన ధర్మప్రచారకునకు నమస్కారము
82. చం – ఆర్యభట్టువలే, సౌరమండలంలోని గ్రహాలకు, భూమికి మధ్య శక్తి ధారలను ఉపయోగించుకొనగలిగే, జ్యోతిర్విజ్ఞాన అనుసంధానకర్తలను తయారు చేసిన జ్యోతిర్విదునకు నమస్కారము.
83. ఛం – సకలసాధుజన సాధనా పరంపరలను తిరిగి పునరుజ్జీవింప చేసిన సర్వజనహితునకు నమస్కారము.
84. జం – ఆది శంకరాచార్య పరంపరలో మూడు వేలకు పైగా శక్తి పీఠాలను స్థాపించిన శక్త్యోపాసకునకు నమస్కారము.
17 వ అధ్యాయము – నేను జీవింతమంతా విత్తులు జల్లి పంటను కోసుకున్నా
85. ఝం – ఆధ్యాత్మిక సాధనలో సంఘర్షణ మరియు సృజన యొక్క ఆవశ్యకతను తెల్పిన విద్యావంతునకు నమస్కారము.
86. ఞం – సమస్త మానవజాతి భవిష్యత్తును సుఖశాంతులతో నింపి పరిస్థితులను నిర్మించిన భవిష్యబ్రహ్మకు నమస్కారము.
87. టం – జీవితమంతా "నాటు కోసుకో" అనే ఆధ్యాత్మిక సూత్రాన్ని ఎలా పాటించాలో తెలిపిన కర్మసిద్ధాంతభోధకునకు నమస్కారము.
88. ఠం – రాత్రి ఉపాసన, పగలు విశ్వమానవుని ఆరాధన కొరకు సమయాన్ని, శ్రమను వెచ్చించడము, శారీరిక సాధనని తెలిపిన ప్రపంచ వనమాలికునకు నమస్కారము.

**మణిపూరక చక్రము :**

89. డం – బుద్ధిని భగవంతుని పొలములో ఎలా నాటాలో తెలిపిన సుయుక్తదాతునకు నమస్కారము.
90. ఢం – జీవితమంతా ప్రేమమయ భావనలను, వెనుకబడిన వారికి సమర్పించిన జనకళ్యాణకారకునకు నమస్కారము.
18వ అధ్యాయము : నాల్గవ యాత్ర – అంతిమ ఆదేశము
91. ణం – పంచకోశ వీరభద్ర సాధన చేసిన విశ్వకుండలినీ జాగరణకర్తకు నమస్కారము.
92. తం – పృథ్వి చుట్టూ వ్యాపించి ఉన్న వాయు మండలాన్ని పరిశోధించిన జగజ్జేతకు నమస్కారము.
93. థం – వాతావరణ కాలుష్యనివారణ చేసిన నివారణకర్తకు నమస్కారము.
94. దం – మహా వినాశమునకు తీసుకు వెళ్ళే పరిస్థితులను నివారించిన దయామృతతరణ్యునకు నమస్కారము.
95. ధం – నవయుగ నిర్మాణాన్ని చేసిన నవయుగకర్తకు నమస్కారము.
96. నం – మానవులలోని దైవత్వాన్ని వికసింపచేసి, వారిని దేవమానవులుగా మార్చిన సృష్టికర్తకు నమస్కారము.
97.పం – ఉజ్జ్వల భవిష్యత్తు, ఋషుల పరాక్రమముల వల్ల ఖచ్చితంగా వచ్చి తీరితుంది అని నొక్కి వక్కాణించిన ధర్మాధ్యక్షునకు నమస్కారము.
21వ అధ్యాయము – నా జీవిత ఉత్తరార్ధంలో కొన్ని మహత్వపూర్ణ నిర్ణయాలు
98. ఫం – లక్షకుండముల గాయత్రీ మహాయజ్ఞములను తన జీవిత పూర్ణాహుతిగా ఇవ్వదలచిన యజ్ఞశిరోమణునకు నమస్కారము.

**స్వాధిష్ఠాన చక్రము:**

99. బం – లక్ష యుగ శిల్పులకు ప్రశిక్షణ ఇచ్చే దీక్షను స్వీకరించిన అనంతరూపునకు నమస్కారము.

100. భం – లక్ష అశోక వృక్షాలను నాటాలని సంకల్పించిన సకలజీవసంరక్షకునకు నమస్కారము

101. మం – లక్ష గ్రామ తీర్థములను స్థాపించడానికి దీక్ష తీసుకున్న తీర్థప్రియునకు నమస్కారము.

102. యం – లక్ష సంవత్సరముల సమయదాన సంచయమును చేయ సంకల్పించిన అనంతకాలస్వరూపునకు నమస్కారము.

22వ అధ్యాయము – నవయుగ ఆరంభము చాలా దగ్గరలో ఉన్నది

103. రం – 'శస్త్రబలము'ను సృజనాత్మక కార్యక్రమములకు వినియోగించిన యుగద్రష్టకు నమస్కారము.

104. లం – బుద్ధి బలము, సంఘటన బలమును, శస్త్రబలము, ధనబలముల యొక్క శృంఖల నుంచి విడదీసి, దైవీలక్ష్యము వైపు మళ్ళించిన సుమేధునకు నమస్కారము.

**మూలాధార చక్రము :**

105. వం – జాతి, లింగ, వర్ణ, ఐశ్వర్య మాధారముగా మానవ విభజన జరుగకుండా, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ధర్మము స్థాపించడానికి బాటేసిన సకలస్వీయ సమానతునకు నమస్కారము.

23వ అధ్యాయము – ఈ జీవన యాత్ర యొక్క గంభీరత పూర్వక అధ్యయనము అవసరము

106. శం – ప్రచ్ఛన్న నాస్తికులను ఎత్తి చూపిన బ్రహ్మజ్ఞునకు నమస్కారము

107. షం – సువ్యవస్థిత సునియోజిత రీతిలో కుతూహలాన్ని, కౌతుకాన్ని రేకెత్తించే విచిత్రత, విలక్షణత లేకుండా నిష్ఠాపూర్వక ఆధ్యాత్మికతను చాటి చెప్పిన మహాబుద్ధికి నమస్కారము.

24వ అధ్యాయము: ఆత్మీయులకు ముఖ్యమైన విజ్ఞప్తి – వారికి నా వాగ్దానము

108 సం – జన్మజన్మల నుంచి అనన్య, ఆత్మీయ సంబంధము కలిగిన పరిజనులకు తన జీవితాన్నే వారసత్వముగా అందించి, అదే వీలునామాగా తెలిపిన కాలజ్ఞాన స్వరూపునకు నమస్కారము.

# శ్రీ దత్తాత్రేయ షట్చక్ర స్తోత్రము

మూలాధారే వారిజ పత్రే స చతుష్కే
వం శం షం సం వర్ణ విశాలైః సువిశాలైః ।
రక్తం వర్ణం శ్రీగణనాథం భగవంతం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

స్వాధిష్ఠానే షడ్దళ పత్రే తనులింగే
బాలాంతావత్ వర్ణ విశాలైః సువిశాలైః ।
పీతం వర్ణం వాక్పతి రూపం ద్రుహిణం తం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

నాభీ పత్రే పద్మదళాంతే డఫవర్ణే
లక్ష్మీకాంతం గరుడారూఢం నరవీరం ।
నీలంవర్ణం నిర్గుణరూపం నిగమాఖ్యం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

చక్రస్థానే చక్రవిశుద్ధే కుసుమాంతే
చంద్రాకారే షోడశపత్రే స్వరవర్ణే ।
మాయాధీశం జీవశివంతం నిజమూర్తిం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

హృత్పద్మాంతే ద్వాదశ పత్రే కఠవర్ణే
శంభుం శేషం హంసవిశేషం శమయంతం ।
సర్గస్థిత్యంతం కుర్వంతం శివకాంతిం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

ఆజ్ఞాచక్రే భృకుటిస్థానే ద్వి దళాంతే
హం క్షం బీజం  జ్ఞాననిధిం తం గురుమూర్తిం ।
విద్యుద్వర్ణం జ్ఞానమయంతం నిటలాక్షం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

మూర్ధ్నిస్థానే వారిజపత్రే శశిబీజే
శుభ్రం వర్ణం పద్మ సహస్రం సువిశాలం ।
హం బీజాఖ్యం వర్ణం సహస్రం తురీయాంతం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

శాంతాకారం శేషశయనం సురవంద్యం
కాంతానాధం కోమలగాత్రం కమలాక్షం ।
చింతారత్నం చిద్ఘన పూర్ణం ద్విజరాజం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

బ్రహ్మానందం బ్రహ్మముకుందం భగవంతం
సత్యం జ్ఞానం సత్యమనంతం భవరూపం ।
పూర్ణ బ్రహ్మానందమయం తం గురుమూర్తిం
దత్తాత్రేయం శ్రీ గురుమూర్తిం ప్రణతోస్మి ॥

ఓం శాంతి, శాంతి, శాంతి.